
చిట్యాల : వట్టిమర్తి ఆలయంలో పూజలు చేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


రామగిరి : నల్లగొండ వీటీకాలనీలోని వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

- షిర్డీ సాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, చిరుమర్తి, కంచర్ల

మిర్యాలగూడ/రామగిరి, జూలై 3: గురు పౌర్ణమి వేడుకలను జిల్లా ప్రజలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా షిర్డీ సాయి ఆలయాలు అఖండ సాయి నామస్మరణతో మారుమోగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రామగిరి, ముషంపల్లిరోడ్డులోని షిర్డిసాయిబాబ ఆలయంలో


శివాజీగరలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చిట్యాలలో మండలి చైర్మన్ గుత్తా పూజలు

చిట్యాల మండలం వట్టిమర్తి శివారులో జాతీయ రహదారిపై గల సాయిబాబా దేవాలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగాప్రత్యేక పూజలు నిర్వహించారు.


డిండి : షిర్డీసాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


మాల్ : చింతపల్లి సాయిబాబా ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు


మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సాయిదత్త ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


హాలియా : సాయి మందిరంలో 108 కలశాలతో అభిషేకం చేస్తున్న భక్తులు


త్రిపురారం : మండల కేంద్రంలో సాయినాథుడి పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు


రామగిరి : శివాజీనగర్‌లో సాయిబాబా ఆలయంలో దైవదర్శనం కోసం క్యూలైన్లో వేచిఉన్న భక్తులు


తిరుమలగిరి(సాగర్) : శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


మిర్యాలగూడ రూరల్ : వీటీపాలెం సాయి మందిరంలో పూజలు చేస్తున్న ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి


దామరచర్ల : మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

# విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

పెద్దవూర, జూలై 3 : మండలంలోని పర్వేదుల గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి రూ.40 వేల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేశ్, రామకృష్ణ, నరేశ్, భిక్షం పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

గుర్రంపోడ్ : మండలంలోని కొప్పోల్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృసి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, సామిడి నవీన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పెద్దవూర : నోట్‌బుక్స్ అందిస్తున్న సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి

## బాసర ట్రిపుల్ ఐటీకి ఆదర్శ విద్యార్థులు


సుంకోజు అక్షిత


కొండోజు ప్రసన్న


కె. అలేఖ్య

నిడమనూరు, జూలై 3 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి బాసరలో సీటు సాధించారు. పాఠశాలలో పదో తరగతి చదివిన సుంకోజు అక్షిత, కొండోజు ప్రసన్న, కట్టెబోయిన అలేఖ్య బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఎంపికయ్యారు. వీరికి ఇంటర్‌తో పాటు బీటెక్ కోర్సులను ఇదే విద్యాలయంలో ఉచితంగా అందిస్తారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎల్.రంజిత, ఉపాధ్యాయులు అభినందించారు.


పాఠశాలకు విరాళం అందిస్తున్న పాశం గోపాల్‌రెడ్డి

## ప్రభుత్వ పాఠశాలకు రూ. లక్ష విరాళం

గుర్రంపోడు, జూలై 3: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గాలి సరితారవికుమార్, సర్పంచ్ షేక్ మస్రత్‌సయ్యద్ మియా, ఉట్లపల్లి సర్పంచ్ షేక్ షాహిన్‌మదార్‌షా, ప్రధానోపాధ్యాయులు కె. రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్‌కు పరామర్శ

మాల్, జూలై : మండలంలోని హోమంతలపల్లి మాజీ సర్పంచ్ బత్తిని మధుసూదన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో చికిత్సపొందుతుండగా సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ రాము

## ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి సహకరించాలి : ఎంఈఓ రాము

తిరుమలగిరి(సాగర్), జూలై 3: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఎంఈఓ తరి రాము అన్నారు. సోమవారం పిల్లిగుండ్లతండా, నెల్లికల్, జాల్‌తండాల్లో ఉపాధ్యాయులతో కలిసి పర్యటించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటయ్య, సీఆర్పీ రంగస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.